# తెలంగాణ టెట్ మోడల్ పేపర్ (2023)

## పేపర్ – 2 (సోషల్ స్టడీస్)

సమయం: 2.30 గంటలు | మార్కులు: 150

### శిశువికాసం, పెడగోజి

**1.** రాజేష్, రాగిణి తల్లి కోప్పడుతుందనే కారణంతో ఇంట్లో ఉండే ఏ వస్తువును తీసుకోరు, తినరు. వీరిని కోల్‌బర్గ్ సూచించిన ఏ స్థాయికి చెందినవారిగా పరిగణిస్తారు?

1) సంప్రదాయ స్థాయి
2) పూర్వ సంప్రదాయ స్థాయి
3) ఉత్తర సంప్రదాయ స్థాయి
4) సాధనా స్థాయి

**2.** పూర్వ బాల్యదశకు సంబంధించి కింది వాక్యాల్లో సరికానిది?

1) సాంఘిక వికాసానికి తొలిమెట్టు.
2) జ్ఞానేంద్రియ వికాసం అధికంగా ఉంటుంది.
3) విజ్ఞానం అధికంగా ఉన్న దశ.
4) జట్లుగా కలిసి ఆడుకునే దశ.

**3.** పుట్టినప్పుడు తలను నిలపలేని శిశువు 4 నెలల వయసు వచ్చేసరికి ఎలాంటి శిక్షణ లేకుండా తలను నిలుపుతున్నాడు. అయితే ఆ శిశువు 4 నెలల్లో తల నిలపడం అనేది దేన్ని తెలియజేస్తుంది?

1) పెరుగుదల
2) వికాసం
3) పరిపక్వత
4) అభ్యసనం

**4.** శిశువు మొదట స్త్రీలందరినీ అమ్మా అని సంబోధించి తర్వాత వయసు పెరిగేకొద్దీ ఆ పదాన్ని తన తల్లికి మాత్రమే ఉపయోగిస్తే ఏ వికాస సూత్రాన్ని అనుసరిస్తున్నట్లు భావించాలి?

1) వికాసం సాధారణ దశ నుంచి నిర్దిష్ట దిశగా సాగుతుంది.
2) వివిధ వికాసాలు పరస్పర సంబంధంగా కొనసాగుతాయి.
3) వికాసం ఒక కచ్చితమైన నమూనాను అనుసరిస్తుంది.
4) వికాసం అన్ని దశల్లో ఒకే విధంగా సాగదు.

**5.** పాఠశాల విడిచిన సమయంలో అక్కడకు వచ్చిన బస్సులోకి మూడో తరగతి వరకు విద్యార్థులను ఎక్కమన్నప్పుడు నాలుగో తరగతి చదువుతున్న శిల్ప తాను బస్సు ఎక్కరాదని అర్థం చేసుకునే నిగమనాత్మక ఆలోచన పియాజే ప్రకారం ఏ దశలో ప్రారంభమవుతుంది?

1) ఇంద్రియచాలక దశ
2) పూర్వచాలక దశ
3) మూర్త ప్రచాలక దశ
4) అమూర్త ప్రచాలక దశ

**6.** నోమ్‌ఛోమ్ స్కీ ప్రకారం ప్రతి వ్యక్తిలో ఉండే విభాగం?

1) సార్వత్రిక అభ్యసన విభాగం
2) సార్వత్రిక భాషా విభాగం
3) సార్వత్రిక శాస్త్రీయ విభాగం
4) సార్వత్రిక సామ్యవాద విభాగం

**7.** మహేష్ తన ఇంటి నుంచి పాఠశాలకు ఒకదారిలో వెళ్లగలడు. కానీ కావ్య పాఠశాలకు వివిధ రకాల మార్గాల్లో ఎలాగైనా వెళ్లగలదు. అయితే వీరిలో ఉన్న ఆలోచనలు వరుసగా?

1) విభిన్న ఆలోచన, సమైక్య ఆలోచన
2) విభిన్న ఆలోచన, అమూర్త ఆలోచన
3) సమైక్య ఆలోచన, విభిన్న ఆలోచన
4) సమైక్య ఆలోచన, మూర్త ఆలోచన

www.eenadupratibha.net

**8.** కిందివాటిలో అభిరుచులు, వైఖరులకు సంబంధించి సరికాని వాక్యమేది?

1) స్థిరంగా ఉండకుండా పరిస్థితికి అనుకూలంగా మారుతాయి.

2) ఇవి ప్రతి వ్యక్తికీ పుట్టుకతోనే కల్పించి ఉంటాయి.

3) వీటిపై పరిసర ప్రభావం ఉంటుంది.

4) పైవన్నీ సరైనవి కావు.

**9.** కిందివాటిలో వ్యక్తిగత పరీక్ష కానిది?

1) బినే సైమన్ 2) వెష్లర్ పిల్లల ప్రజ్ఞామాపని

3) పింటర్న్ పాటర్సన్ పరీక్ష 4) ఆర్మీ బీటా పరీక్ష

**10.** ప్రజాస్వామిక విలువలు విన్న విద్యార్థి తాను ఆ రకంగా ఉండాలని ప్రజాస్వామ్యం గురించి సానుకూలంగా స్పందించాడు. అయితే ఆ విద్యార్థిలో కలిగిన మార్పును ఏ పేరుతో పిలుస్తారు?

1) వైఖరి 2) విలువలు

3) అభిరుచి 4) సహజ సామర్థ్యం

**11.** రోజా అనే బాలిక పాఠశాల విరామ సమయంలో తన తండ్రి ఇచ్చిన డబ్బులతో ఇష్టమైన చాక్లెట్, ఐస్ ఫ్రూట్‌లలో ఏదో ఒకటి ఎన్నుకోవాల్సి వస్తే ఆ విద్యార్థిలో ఏర్పడే సంఘర్షణ ఏది?

1) ఉపగమ - ఉపగమ సంఘర్షణ 2) ఉపగమ - పరిహార సంఘర్షణ

3) పరిహార - పరిహార సంఘర్షణ 4) ద్విఉపగమ - పరిహార సంఘర్షణ

**12.** కింది వాక్యాల్లో మూర్తిమత్వానికి సంబంధించి అసత్య వాక్యం కానిది?

1) మూర్తిమత్వం అంటే వ్యక్తిలో కేంద్రీకరించిన కొన్ని లక్షణాలు మాత్రమే.

2) మూర్తిమత్వాన్ని కచ్చితంగా కొలవగలం.

3) మూర్తిమత్వం అభ్యసనం, అనుభవం ఫలితంగా ఏర్పడుతుంది.

4) పైవన్నీ

**13.** ఒక పాఠశాల ఉపాధ్యాయుడు పిల్లల వికాసాన్ని అయిదేళ్లపాటు 1 నుంచి 5వ తరగతి వరకు అధ్యయనం చేయడానికి ప్రణాళికను రూపొందించుకున్నాడు. దీనికి తగిన అధ్యయన పద్ధతి?

1) లాంగిట్యుడినల్ స్టడీ 2) క్రాస్-సెక్షనల్ స్టడీ

3) కేస్ స్టడీ 4) డెవలప్‌మెంటల్ స్టడీ

**14.** కిందివాటిలో సరైన జతకానిది?

1) CAT పరీక్ష ఎస్.బెల్లాక్, ఎల్.బెల్లాక్

2) పద సంసర్గ పరీక్ష - మెకిన్లీ హథావే

3) TAT పరీక్ష - ముర్రే మోర్గాన్

4) RIBT పరీక్ష - హెర్మాన్ రోషక్

**15.** వ్యక్తి అధ్యయన పద్ధతి ద్వారా సమగ్రంగా అధ్యయనం చేయబడేవారు?

ఎ) ప్రతిభావంతులు బి) సగటు ప్రజ్ఞ గలవారు

సి) ప్రత్యేక అవసరాలు గల పిల్లలు డి) సమస్యాత్మకులు

1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి 3) ఎ, సి, డి 4) బి, సి, డి



www.eenadupratibha.net

**16.** సమ్మిళిత విద్య ఏ పాఠశాల వ్యవస్థను సూచిస్తుంది?

1) వైకల్యం ఉన్న పిల్లలను కలిగి ఉండేది.

2) శారీరక, మానసిక, సామాజిక, భాష లాంటి సామర్థ్యాలతో సంబంధం లేకుండా అందరికీ ప్రవేశం కల్పించేది.

3) ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించేది.

4) బాలికల విద్య ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పేది.

**17.** సర్దుబాటు పొందడానికి ముందు జరిగే ప్రేరణా వలయ వరుసక్రమాన్ని గుర్తించండి.

1) అవసరం - లక్ష్యం - ప్రేరణ - ప్రయత్నాలు - సమతౌల్యత

2) అవసరం - ప్రేరణ - లక్ష్యం - ప్రయత్నాలు - సమతౌల్యత

3) లక్ష్యం - అవసరం - ప్రేరణ - ప్రయత్నాలు - సమతౌల్యత

4) ప్రేరణ - అవసరం - లక్ష్యం - ప్రయత్నాలు - సమతౌల్యత

**18.** కింది అంశాలను పరిశీలించండి.

ఎ) స్మృతి, అభ్యసనం రెండూ రుణాత్మకమైనవి.

బి) స్మృతి, అభ్యసనం రెండూ ధనాత్మకమైనవి.

1) ఎ సరైంది, బి సరైంది కాదు.
2) ఎ సరైంది కాదు, బి సరైంది.
3) ఎ, బి సరైనవి.
4) ఎ, బి సరైనవి కావు.

**19.** ఏర్పడిన నిబంధన ప్రక్రియ కొంత కాలానికి క్రమంగా విరమణ కావడం సర్వసాధారణం. అయితే కొన్ని రోజులకు నిబంధిత ఉద్దీపన కలగగానే బాలుడికి అంతర్గతంగా ఉన్న నిబంధనం వెలుపలికి రావడం అనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనలో ఏ రకమైన నియమంగా గుర్తించవచ్చు?

1) విరమణ
2) పునర్బలనం
3) అయత్నసిద్ధ సాస్వ్యం
4) ఉన్నత క్రమ నిబంధన

**20.** తన స్నేహితుడు పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించగా ఆ తరగతి ఉపాధ్యాయుడు అతడికి బహుమతి ఇచ్చాడు. దీన్ని గమనించిన విద్యార్థి తర్వాత పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించాలి అనుకోవడం ఏ రకమైన పునర్బలనం అవుతుంది?

1) పరోక్ష పునర్బలనం
2) ప్రత్యక్ష పునర్బలనం
3) స్వీయ పునర్బలనం
4) నిరంతర పునర్బలనం

**21.** నిర్మాణాత్మక వాదానికి సంబంధించి కిందివాటిలో సరైనవి?

ఎ) తన అనుభవాల ఆధారంగా అభ్యాసకుడు స్వీయ జ్ఞానాన్ని నిర్మించుకుంటాడు.

బి) ఉపాధ్యాయులే జ్ఞానాన్ని నిర్మించి అభ్యాసకుడికి ఉపయోగకరమైన రీతిలో అందిస్తారు.

1) ఎ, బి సరైనవి.
2) ఎ, బి సరైనవి కావు.
3) ఎ సరైంది, బి సరైంది కాదు.
4) ఎ సరైంది కాదు, బి సరైంది.

**22.** ఆవిష్కరణ అభ్యసనం అని ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని పేర్కొంటారు?

1) శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం

2) సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం

3) బ్రూనర్ బోధనా సిద్ధాంతం

4) బండూరా పరిశీలన సిద్ధాంతం

www.eenadupratibha.net

**23.** తిరోగమన అవరోధంలో....

1) గతంలో నేర్చుకున్న విషయం ప్రస్తుత అభ్యసన ధారణపై ప్రభావం చూపుతుంది.

2) ప్రస్తుత అభ్యసనం గత అభ్యసనాన్ని పునఃస్మరణ చేయడానికి ఆటంకం కలిగిస్తుంది.

3) ప్రస్తుత అభ్యసనం గత అభ్యసన పునఃస్మరణకు సహాయపడుతుంది.

4) ప్రస్తుత అభ్యసన పునఃస్మరణపై గత అభ్యసన ప్రభావం ఉండదు.

**24.** పాఠ్య ప్రణాళికతో విద్యార్థి కేంద్రీకృత అభ్యసనాన్ని సమైక్య పరచడం వల్ల సమకూరని ప్రయోజనం?

1) విద్యార్థిలో అంతర్గత ప్రేరణను పెంపొందించవచ్చు.

2) విద్యార్థుల మధ్య పరస్పర చర్యను ప్రోత్సహిస్తుంది.

3) విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను నిర్మిస్తుంది.

4) అన్వేషణ, క్రియాశీల అభ్యసనాలను నిరుత్సాహపరుస్తుంది.

**25.** బోధన ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) విద్యార్థులకు మంచి సమాచారం ఇవ్వడం.

2) పిల్లలకు తగిన సమయంలో ప్రత్యేకించి మార్గదర్శకత్వాన్ని అందించడం.

3) మంచి పాఠ్యాంశ బోధనకు తగిన ప్రేరణ కలిగించడం.

4) పైవన్నీ

**26.** పాఠశాలలో మార్గదర్శకత్వం వహించేవారికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) పిల్లలు వారి నిర్ణయాలు వారే తీసుకునే పరిష్కారాలను ఆదేశిస్తారు.

2) పిల్లలు తల్లిదండ్రులతో సంప్రదించి నిర్ణయాలను తీసుకునేలా ప్రోత్సహిస్తారు.

3) పిల్లల్లో ఏర్పడే సమస్యలను వారే పరిష్కరించుకోవడంలో సహకరిస్తారు.

4) పైవన్నీ

**27.** జాతీయ విద్యా ప్రణాళిక చట్టం - 2005 కు సంబంధించి సరికానిది?

1) గణిత శాస్త్ర విద్యార్థుల్లో తార్కిక ఆలోచనలు పెంపొందించడం.

2) సైన్స్ బోధన విద్యార్థుల్లో కుతూహలం పెంపొందించడం.

3) పోటీ పరీక్షలు నిర్వహించడానికి ఒక నోడల్ ఏజెన్సీని నిర్వహించడం.

4) విద్యార్థుల్లో హాజరు శాతాన్ని పెంచడం.

**28.** ఒక పాఠశాల యాజమాన్యం ఏడో తరగతిలో చేరడానికి ఒక విద్యార్థికి ఎంపిక పరీక్ష నిర్వహించింది. RTE - 2009 ప్రకారం వారికి విధించాల్సిన జరిమానా?

1) మొదటి తప్పుకు 25 వేల రూపాయలు

2) మొదటి తప్పుకు 10 వేల రూపాయలు

3) మొదటి తప్పుకు 50 వేల రూపాయలు

4) 20 వేల రూపాయలు, 6 నెలల జైలు శిక్ష

**29.** విద్యార్థుల సామర్థ్యాలతో సంబంధం లేకుండా అందరి అభ్యసనా ఉత్పాదితాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉండే పాఠశాల?

1) బధిరుల పాఠశాల

2) అంగవైకల్యం ఉన్న పిల్లల పాఠశాల

3) దృష్టి వైకల్యం ఉన్న పిల్లల పాఠశాల

4) సమ్మిళిత పాఠశాల

www.eenadupratibha.net

**30.** శాస్త్రీయ పద్ధతిలో సమస్య పరిష్కారాన్ని చేపట్టినప్పుడు అనుసరించే మొదటి సోపానం?

1) సమస్యను అవగాహన చేసుకోవడం
2) ప్రాజెక్టును ప్రతిపాదించడం
3) ప్రాజెక్టును నిరూపించడం
4) సంబంధిత సమాచారాన్ని సేకరించడం

## తెలుగు

**31.** అతులిత మాధురీ మహిమ కలిగిన కవి?

1) అల్లసాని పెద్దన  2) ధూర్జటి  3) నంది తిమ్మన  4) తెనాలి రామకృష్ణుడు

**32.** రమ్యాలోకం, మాధురీ దర్శనం అనే లక్షణ గ్రంథాలను రాసిన కవి?

1) రాయప్రోలు సుబ్బారావు
2) చెరబండ రాజు
3) గుర్రం జాషువా
4) దేవులపల్లి రామానుజరావు

**33.** తెలుగు జానపద గేయ సాహిత్యం ఎవరి పరిశోధన గ్రంథం?

1) భద్రిరాజు కృష్ణమూర్తి
2) పోరంకి దక్షిణామూర్తి
3) వట్టికోట ఆళ్వారుస్వామి
4) బిరుదురాజు రామరాజు

**34.** కిందివాటిలో ప్రబంధ ప్రక్రియకు చెందిన పాఠ్యాంశం?

1) చెలిమి  2) వాగ్భూషణం  3) ధర్మార్జునులు  4) వాయసం

**35.** 'కొందరికి రెండు కాళ్లు, రిక్షా వాళ్లకు మూడు కాళ్లు, ఉన్నవాళ్లకు నాలుగు కాళ్లు' అని తన కవిత్వంతో పాఠకుల్లో ఆలోచనా దృక్పథం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన కవి?

1) దాశరథి కృష్ణమాచార్య  2) పాకాల యశోధారెడ్డి  3) సి.నారాయణ రెడ్డి  4) అలిశెట్టి ప్రభాకర్

**36.** 'అణ్వాయుధాలు మానవులకు హాని కలిగిస్తాయి'. ఈ వాక్యంలోని సంధి పదం?

1) యణాదేశ సంధి  2) యడాగమ సంధి  3) వృద్ధి సంధి  4) సవర్ణదీర్ఘ సంధి

**37.** దవీయసి అనే పదానికి అర్థం?

1) దగ్గరైంది  2) దూరమైంది  3) భార్య  4) భరింపరానిది

**38.** ఏనుగు, కరి, గజం అనేవి పర్యాయ పదాలుగా గల పదం?

1) పంచాస్యం  2) హాటకం  3) వేదండం  4) వటువు

**39.** 'మాంసాన్ని కాంక్షించునది' అనే వ్యుత్పత్తి గల పదం?

1) ధ్వాంక్షము  2) కాకి  3) వాయసం  4) బలి పుష్టం

**40.** తిలోదకాలు అనే జాతీయాన్ని ఏ సందర్భంలో వాడతారు?

1) ఆశ వదులుకోవడం
2) హద్దులు దాటిపోవడం
3) ఎక్కువ అందుబాటులో ఉండటం
4) ఎక్కువ బంధువర్గం కలిగి ఉండటం

**41.** కాలం అనే పదానికి నానార్థాలు?

1) నల్లనిది, అంధకారం, మరణం, సమయం
2) నల్లనిది, దుఃఖం, రాత్రి, సమయం
3) నల్లనిది, మరణం, ఇనుము, సమయం
4) సమయం, గంగ, కాంతి, నవనీతం

**42.** అధికార దర్పం పదంలోని సమాసం?

1) తృతీయా తత్పురుష సమాసం
2) షష్ఠీ తత్పురుష సమాసం
3) పంచమీ తత్పురుష సమాసం
4) సప్తమీ తత్పురుష సమాసం

www.eenadupratibha.net

**43.** 'ఆ తోరణము శత్రువులతో రణమునకు కారణమైంది'. ఈ వాక్యంలోని అలంకారం?

1) వృత్త్యనుప్రాస 2) యమకం 3) ఛేకానుప్రాస 4) లాటానుప్రాస

**44.** ఆయన ప్రశ్నలు, సందేహాలను కోరస్ కవిత ద్వారా లేవనెత్తాడు. ఈ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా మారిస్తే

1) ఆయన ప్రశ్నలు, సందేహాలు కోరస్ కవిత ద్వారా లేవనెత్తబడ్డాయి.

2) ఆయన చేత ప్రశ్నలు, సందేహాలు కోరస్ కవిత ద్వారా లేవనెత్తాడు.

3) ఆయన ద్వారా ప్రశ్నలు, సందేహాలు కోరస్ కవిత చేత లేవనెత్తబడ్డాయి.

4) ఆయన చేత ప్రశ్నలు, సందేహాలు కోరస్ కవిత ద్వారా లేవనెత్తబడ్డాయి.

**45.** 'నెట్టన రేయినిం బగలు నేరమి వెట్టునటంచు వేలుపు' పద్యపాదంలోని ఛందస్సు?

1) ఉత్పలమాల 2) చంపకమాల 3) శార్దూలం 4) మత్తేభం

**46.** వేలాది యువకులు ఉద్యమంలో పాల్గొన్నారు. వేలాది యువకులు కారాగారాలకు వెళ్లారు. ఇవి ఏ రకమైన వాక్యాలు?

1) సంయుక్త 2) సంశ్లిష్ట 3) సామాన్య 4) కర్మణీ

**47.** కిందివాటిలో సామెత కానిది?

1) అతి రహస్యం బట్టబయలు 2) చిల్లికి చింతపండొత్తినట్లు

3) కూసమిడిచిన పాము 4) ఈతకు లోతు లేదు

**48.** ఉపాధ్యాయుడిని గౌరవించాలి. ఈ వాక్యంలోని తత్సమ పదానికి తద్భవం?

1) వెజ్జు 2) ఒజ్జ 3) వెజ్జ 4) ఒజ్జు

**49.** అతడు ఆ పని చేయజాలడు. ఇది ఏ రకమైన వాక్యం?

1) సామర్థ్యార్థకం 2) నిషేధార్థకం 3) హేత్వర్థకం 4) అసామర్థ్యార్థకం

**50.** భాష మనిషికి సహజమైన శక్తి. ఈ వాక్యంలోని ఉచ్చారణ విధానాన్ని బట్టి హల్లుల విభాగం?

1) ఊష్మాలు 2) అంతస్థాలు 3) అనునాసికాలు 4) శ్వాసాలు

**51.** స్త్రీ పదంలోని ధ్వనుల సంఖ్య?

1) 1 2) 2 3) 3 4) 4

సూచన (52 – 54): కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించండి.

ఆకొన్నకూడె యమృతము
తాఁగొంకక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సోఁకోర్చువాఁడె మనుజుఁడు
తేఁకువ గలవాఁడె వంశతిలకుఁడు సుమతీ!

**52.** ఈ భూమి మీద మనిషి ఎవరు?

1) ఆఁకొన్నవాడు 2) కష్టాలకు ఓర్చుకున్న వాడు

3) దానం చేసేవాడు 4) వంశ తిలకుడు

**53.** అమృతము వలె రుచిగా ఉండే అన్నం ఏది?

1) ఆకలిగా ఉన్నప్పుడు తినేది 2) దానమిచ్చేది

3) భిక్షగా పొందినది 4) కష్టపడి సంపాదించింది

www.eenadupratibha.net

**54.** ఈ పద్యం రాసిన కవి ఎవరు?

1) వేమన 2) సుమతీ 3) కంచర్ల గోపన్న 4) బద్దెన

**55.** సంగ్రహణాత్మక మదింపులో భాగంగా తెలుగు ప్రథమభాషలో 80 మార్కులు వచ్చిన విద్యార్థికి సూచించే గ్రేడు?

1) $A_1$ 2) $A_2$ 3) $B_1$ 4) $B_2$

**56.** 'రైతు సంతోషంగా ఉంటే సమాజం బాగుంటుంది' సమర్థిస్తూ రాయండి, అనే ప్రశ్న ఏ సామర్థ్యాన్ని సూచిస్తుంది?

1) అవగాహన - ప్రతిస్పందన 2) స్వీయరచన

3) సృజనాత్మకత 4) ప్రశంస

**57.** భావ వ్యక్తీకరణ నైపుణ్యాల్లో రెండోది?

1) భాషణం 2) పఠనం 3) శ్రవణం 4) లేఖనం

**58.** సామాన్య సంభాషణ స్థాయిలో ఉన్న మాండలికం ఆ స్థాయిని అతిక్రమించి ఉన్నత వైజ్ఞానిక వ్యవహార స్థాయిని అందుకోవడం అనేది?

1) సమైక్యతా సాధనం 2) మేథావీకరణం 3) అనుసంధాన సాధనం 4) ప్రతిష్ఠా సాధనం

**59.** విద్యార్థుల ఆలోచన, తార్కిక, సృజనాది అంతర్గత శక్తులను బహిర్గతం చేసే వ్యాకరణ బోధనా పద్ధతి?

1) నిగమోపపత్తి పద్ధతి 2) అనుమానోపపత్తి పద్ధతి

3) ప్రాయోగిక పద్ధతి 4) విశ్లేషణ పద్ధతి

**60.** పాఠ్యపుస్తకాలు, కరపత్రికలు ఏ ఉపకరణాలకు ఉదాహరణ?

1) దృశ్య ఉపకరణాలు 2) దృశ్య, శ్రవ్య ఉపకరణాలు

3) శ్రవ్య ఉపకరణాలు 4) సాంకేతిక ఉపకరణాలు

## ఇంగ్లిష్

**61.** **A:** This is not mine, Here the underlined word 'This' is a demonstrative pronoun.

**B:** This book is not mine, Here the underlined word 'This' is a domestrative adjective.

1) Statements A, B are correct. 2) Statements A, B are incorrect.

3) Statement A only correct. 4) Statement B only correct.

**62.** They ....... (eat) in the restaurant when i met him. (Choose the correct tense form that fits the blank)

1) are eating 2) had eaten

3) were eating 4) have eaten

**63.** **A:** Surendra gave me a gift yesterday.

**B:** A gift was given to me by surendra yesterday.

As per the active and passive voice rules

1) Only statement A is correct. 2) Only statement B is correct.

3) Statements A, B are correct. 4) Statements A, B are incorrect.

**64.** They may feel jealous ....... your success. (Choose the correct prepostion that fits the blank)

1) on 2) to 3) of 4) at

www.eenadupratibha.net

**65.** Delhi is one of the most crowded cities in India.

(Choose the positive degree of this sentence)

1) No other city in India as crowded as Delhi.

2) Some other city in India are as crowded as Delhi.

3) Very few cities in India are as crowded as Delhi.

4) Very few city in India is as corwded as Delhi.

**66.** As the roads were not good, he preferred less luggage.

The underlined clause in the above sentence is .....

1) a noun clause
2) main clause
3) an adverbial clause
4) principle clause

**67.** Sindhu may come to India next month. Here the modal verb may denotes

1) giving permission
2) taking permission
3) expressing possibility
4) expressing obligation

**68.** My mother shouted loudly when i showed my progress card. Here the underlined word loudly is ....

1) An adverb of time
2) An adverb of place
3) An adverb of manner
4) An adverb of frequency

**69.** The corelative conjuction among the four is ......

1) Not only - but also
2) As soon as
3) Though
4) If

**70.** **Direct Speech:** Ram said, I am feeling ill.

**Indirect speech:** ...... (Fill in the blank with suitable answer)

1) Ram told that he is feeling ill.

2) Ram said that he will be feeling ill.

3) Ram said that he was feeling ill.

4) Ram told that he would be feeling ill.

**71.** i) Subhadra teaches us english grammar, doesn't she?

ii) Ramaiah made many toys, didn't he?

1) Only i is correct
2) i, ii are correct
3) Only ii is correct
4) i, ii are incorrect

**72.** As soon as he saw the snake, he ran away. It can be written as..

1) No sooner did he saw the snake when he ran away.

2) No sooner did he saw the snake than he ran away.

3) No sooner did he see the snake then he run away.

4) No sooner did he see the snake than he ran away.

www.eenadupratibha.net

**73.** You should complete your B.Ed ..... your BSc to get a teacher job.

(Choose the correct compund prepostitional phrase to fill in the blank in the sentecne above)

1) in addition to 2) inspite of 3) according to 4) ahead of

**74.** i) The body of the letter is called as the subscription.

ii) The body of the letter is called as the communication.

1) Only statment i is correct. 2) Statements i, ii are correct.

3) Only statement ii is correct. 4) Statements i, ii are incorrect.

**Q.No. (75 - 79): Read the following Passage carefully.**

'Despite the risk of being bullied, his parents insisted on his attending mainstream school. It was the best decision they could have made for me', adds Nick, who later achieved a degreee in financial planning and real estate. 'It was very hard but it gave me independence'.

Nick, who was teased and bullied, had an electric wheel chair for mobility, and a team of carers to help him.

'I was deeply depressed when I was eight years old', he said. 'I went to my mum crying and told her I wanted to kill myself'.

'I felt cold and bitter. I hated God for doing this to me and was terrified of what would happen when my parents weren't there to look after me'.

**Now, Answer the following questions.**

**75.** Nick was deeply depressed when he .....

1) was eighteen years old 2) was nineteen years old

3) was eight years old 4) was seven years old

**76.** What was the challenge faced by Nick in the mainstream school?

1) Nick was bullied by his classmates.

2) Nick was bullied by his neighbours.

3) Nick was bullied by his wife.

4) Nick was bullied by his parents.

**77.** Why did Nick want to kill himself?

1) Because he attended mainstream school.

2) Because of his natural ability to move.

3) Because of his inability to move.

4) Because he felt cold and bitter.

**78.** Which statement in the Passage aptly describes Nick's depression?

1) I hated God for doing this to me.

2) Nick felt cold and bitter.

3) Nick went to his mum and told her that he wanted to kill himself.

4) There is no reason for his depression.

www.eenadupratibha.net

**79.** ..... took the best decision for him. With that decision he could become independent.

1) His neighbours 2) His teachers 3) His parents 4) His classmates

**80.** **A:** The students have some knowledge about 'Ikat'.

**B:** The sum from Chapter-III is very tough.

The words underlined in the above sentences have the same pronounciation but differ in spelling and meaning. Such words are called

1) Synonyms 2) Antonyms 3) Homophones 4) Homonyms

**81.** Venkata Rao was a rich man. He wanted to set up some business in the town. Here the underlined phrasal verb 'set up' means

1) To have a look at something.

2) To take some time for something.

3) To arrange for something to happen.

4) To observe keenly.

**82.** Find out grammatically correct sentence from the following.

1) Somebody have stolen my text book.

2) Something is happening.

3) I have been working here since 2012.

4) I was playing cricket at this time yesterday.

**83.** **P:** One of the most popular scientists of our times.

**Q:** Stephen Hawking

**R:** Was born on 8 January, 1942 at Oxford England.

**S:** Born to Mrs.Isobel Hawking and Frank Hawking - a medical researcher with a speciality in tropical diseases.

The proper sequence should be

1) QPSR 2) PQRS 3) QPRS 4) PQSR

**84.** After (A)/ I had brush (B)/ My teeth (C)/ I took my break fast (D).

(Find out the error part in the above sentence)

1) A 2) B 3) C 4) D

**85.** **A:** According to psycho linguists, lisping stage is 25 to 36 months.

**B:** According to psycho linguists, babbling stage is 7 to 10 months.

1) Only A is correct 2) Only B is correct 3) A, B are correct 4) A, B are incorrect

**86.** Which of the following are active skills?

1) Listening and reading 2) Listening and writing

3) Speaking and writing 4) Reading and speaking

www.eenadupratibha.net

**87.** S-O-S approach stands for

1) Situational - Objective - Structural
2) Structural - Oral - Symmetric
3) Structural - Oral - Situational
4) Situational - Objective - Stimulation

**88.** i) NCF 2005 recommends inclusive environment in the classroom.

ii) NCF 2005 recommends exclusive environment in the classroom.

1) Only i is correct
2) Only ii is correct
3) i, ii are correct
4) i, ii are incorrect

**89.** i) The word communicative competence is coined by Hymes.

ii) Edward Anthony (1963) identified three levels of conceptualization which he termed approach, method and technique.

1) Only i is correct
2) Only ii is correct
3) i, ii, are correct
4) i, ii are incorrect

**90.** One of the following is not considered as a teaching method of english

1) Grammar translation method
2) Total physical response
3) School based assessment
4) Bilingual method

## సోషల్ కంటెంట్

**91.** చేదునది ప్రస్తావనను ఎవరి కాలంలో గుర్తించారు?

1) గ్రీకులు
2) రోమన్‌లు
3) సుమేరియన్లు
4) బాబిలోనియన్లు

**92.** కింది వాక్యాలను స్పష్టంగా పరిశీలించండి.

ఎ) మొక్కలకు అనువైన వాతావరణాన్ని కృత్రిమంగా కల్పించడం ద్వారా పంటలు పండించవచ్చు.

బి) బాగా చలిగా ఉండే ప్రదేశాల్లో హరితగృహాలను నిర్మించి కూరగాయలు, పండ్లు పండిస్తున్నారు.

సి) హరితగృహాల గోడలు పారదర్శకంగా ఉండి ఎండను లోపలికి రానీయకుండా కాపాడతాయి.

పై వాక్యాల్లో సరైంది?

1) బి, సి సరైనవి
2) ఎ, సి సరైనవి
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి, సి సరైనవి

**93.** భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న ప్రాంతాలు వేడిగా, దూరంగా ఉన్న ప్రాంతాలు చల్లగా ఉంటాయని భావిస్తే చెన్నై, కోల్‌కతాలో ఎక్కడ వేడిమి అధికంగా ఉంటుంది?

1) చెన్నై
2) కోల్‌కతా
3) చెన్నై, కోల్‌కతా
4) ఏదీకాదు

**94.** **నిశ్చితం:** విమానం, విద్యుత్ తీగల తయారీలో అల్యూమినియం వాడతారు.

**కారణం:** బరువు అధికంగా ఉంటుంది.

సరైన సమాధానాన్ని గుర్తించండి.

1) నిశ్చితం, కారణం సరైనవి. నిశ్చితం కారణానికి సరైన వివరణ.
2) నిశ్చితం సరైంది, కారణం సరైంది కాదు.
3) నిశ్చితం, కారణం సరైనవి. నిశ్చితం కారణానికి సరైన వివరణ కాదు.
4) నిశ్చితం, కారణం రెండూ సరైనవి.

www.eenadupratibha.net

**95.** నిజాం సొంత జాగీరు కింద ఉన్న 1400 గ్రామాలను ఏమని పిలిచేవారు?

1) సర్ఫ్-ఎ-ఖాన్ 2) సర్ఫ్-ఎ-ఖాస్ 3) ఖుద్-ఖాస్త్ 4) గడీలు

**96.** తెలంగాణ ప్రాంతంలో మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో వెయ్యి ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు ఎంతమంది ఉన్నారు?

1) 540 2) 545 3) 550 4) 560

**97.** 'బ్రిటిషర్లు పరిపాలనా ఆర్థిక ప్రభావాన్ని అధ్యయనం చేసి పన్నులు, ఇతర మార్గాల ద్వారా భారతదేశ సంపదను దోచుకున్నారు' అని వ్యాఖ్యానించినవారు?

1) నేతాజీ, తిలక్, నెహ్రూ 2) నౌరోజీ, మోతీలాల్, రనడే

3) తిలక్, నౌరోజీ, రనడే 4) నౌరోజీ, ఆర్.సి.దత్, రనడే

**98.** రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ రాష్ట్రపతి ప్రధాన ఎన్నికల అధికారిని, ఇతర అధికారులను నియమిస్తారు అని తెలుపుతుంది?

1) 324(1) 2) 324(2) 3) 324(3) 4) 324(4)

**99.** కిందివాటిని జతపరచండి.

ఎ) మహేంద్రుడి శిల్పకళ 1) పల్లవ మొదటి నరసింహ వర్మ

బి) మహామల్లుడి శిల్పకళ 2) సందేశాలు

సి) రాజసింహుడి శిల్పకళ 3) రెండో నరసింహ వర్మ

డి) శాసనాలు 4) మొదటి మహేంద్ర వర్మ

1) ఎ-1; బి-3; సి-4; డి-2 2) ఎ-4; బి-3; సి-1; డి-2

3) ఎ-4; బి-1; సి-3; డి-2 4) ఎ-2; బి-4; సి-1; డి-3

**100.** భారతదేశ మొదటి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందినవారు?

1) జ్యోతిబా పులే 2) సావిత్రిబాయి పులే 3) ఆనందీబాయి 4) రమాబాయి పులే

**101.** అణుకర్మాగారంలో ప్రమాదం జరిగిన చెర్నోబిల్ ఏ దేశంలో ఉంది?

1) అమెరికా 2) ఫ్రాన్స్ 3) రష్యా 4) బ్రిటన్

**102.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) వియత్నాం యుద్ధం ముగిసిన తర్వాత మరిన్ని దేశాల మధ్య అణ్వాయుధ నిల్వల్లో పోటీ నెలకొంది.

బి) 1992లో వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (స్ట్రాటజిక్ ఆర్మ్స్ రిడక్షన్ ట్రీటీ (START) మీద సంతకాలు చేశాయి.

పై వాక్యాల్లో సరైనవి?

1) ఎ సరైంది, బి సరైంది కాదు. 2) ఎ, బి సరైనవి.

3) ఎ సరైంది కాదు, బి సరైంది. 4) ఎ, బి సరైనవి కావు.

**103.** గ్రీన్ పీస్ ఉద్యమం ప్రస్తుతం ఎన్ని దేశాల్లో విస్తరించి ఉంది?

1) 30 2) 35 3) 40 4) 45

**104.** నామ్-దాన్-ఇస్నాన్ అనే పదాలను ప్రబోధించినవారు?

1) కబీరు 2) మీరాబాయి 3) గురునానక్ 4) చైతన్య మహాప్రభు

**105.** మనుషులందరూ సమానులేనని, ప్రతివారు స్వేచ్ఛ, సమానత్వంతో జీవించడం వారి జన్మహక్కు అని తెలిపినవారు?

1) సావిత్రిబాయి పులే 2) జ్యోతిబా పులే

3) పెరియార్ ఇ.వి.రామసామి 4) నారాయణగురు

www.eenadupratibha.net

**106.** తిరుమల శాసనాన్ని ఎప్పుడు వేయించారు?

1) క్రీ.శ.1494 2) క్రీ.శ.1495 3) క్రీ.శ.1496 4) క్రీ.శ.1497

**107.** కాగితం తయారీలో అత్యంత కీలకమైన దశను గుర్తించండి.

1) ముక్కలు చేయడం 2) కలపగుజ్జు తయారీ

3) ఒత్తడం - ఆరబెట్టడం 4) గుజ్జును పరచడం

**108.** కిందివాటిని జతపరచండి.

ఎ) నీరు ఆవిరిగా మారడం 1) బాష్పీభవనం

బి) నిరంతర ప్రక్రియ 2) ఆర్ద్రత

సి) గాలిలోని తేమ వివిధ రూపాల్లో భూమిని చేరడం 3) జలచక్రం

డి) వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరి 4) అవపాతం

1) ఎ-1; బి-4; సి-2; డి-3 2) ఎ-1; బి-3; సి-4; డి-2

3) ఎ-4; బి-2; సి-1; డి-3 4) ఎ-2; బి-1; సి-4; డి-3

**109.** డోకూరు గ్రామం ఏ జిల్లాలో ఉంది?

1) ఆదిలాబాద్ 2) మహబూబ్‌నగర్

3) మెదక్ 4) రంగారెడ్డి

**110.** తెలంగాణలో రాతియుగపు స్థావరాలు, అవి నెలకొన్న ప్రాంతాలను సరైన క్రమంలో జతపరచండి.

ఎ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా 1) ఎక్కల

బి) నాగర్ కర్నూలు 2) అమ్రాబాద్

సి) నల్గొండ 3) ఏలేశ్వరం

డి) పెద్దపల్లి 4) రామగుండం

1) ఎ-4; బి-1; సి-3; డి-2 2) ఎ-2; బి-1; సి-4; డి-3

3) ఎ-1; బి-2; సి-3; డి-4 4) ఎ-3; బి-1; సి-4; డి-2

**111.** ప్రముఖ ఆంత్రోపాలజిస్ట్ హైమన్ డార్ఫ్ గిరిజనుల సంస్కృతి, జీవన విధానం అధ్యయనాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1920 2) 1925 3) 1930 4) 1940

**112.** మగధ సామ్రాజ్య విస్తరణ

1) పాకిస్థాన్ నుంచి బెంగాల్ వరకు, దక్షిణాన తమిళనాడు వరకు

2) నేటి అఫ్గానిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు

3) ఉత్తరాన పంజాబ్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు

4) తూర్పున బెంగాల్ నుంచి పశ్చిమాన గుజరాత్ వరకు

**113.** ప్రతి గ్రామ పంచాయతీకి జనాభాను బట్టి ఎంతమంది వార్డు సభ్యులు ఉంటారు?

1) 5 - 10 2) 5 - 20 3) 5 - 21 4) 5 - 30

**114.** మన దేశంలో 1981 నాటికి ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారు?

1) 915 2) 920 3) 925 4) 931

www.eenadupratibha.net

**115.** కిందివాటిని జతపరచండి.

ఎ) చేది — 1) బుందేల్‌ఖండ్

బి) సూరసేన — 2) దిల్లీ, ఆగ్రా మధ్య ప్రాంతం

సి) పాంచాల — 3) బదౌన్, ఫరూకాబాద్

డి) కాంభోజ — 4) భారత వాయవ్య సరిహద్దు

1) ఎ-1; బి-2; సి-3; డి-4 2) ఎ-1; బి-4; సి-3; డి-2

3) ఎ-4; బి-1; సి-3; డి-2 4) ఎ-2; బి-4; సి-1; డి-3

**116.** భారతదేశంలో సినిమా పుట్టుక ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1896, జులై 6 2) 1896, జులై 7

3) 1898, ఏప్రిల్ 7 4) 1898, ఆగస్టు 10

**117.** తెలుగు చిత్ర పరిశ్రమకు ఆద్యుడిగా ఎవరిని పిలుస్తారు?

1) నసీరుద్దీన్ షా 2) రఘుపతి వెంకయ్య 3) గొల్లపూడి మారుతీరావు 4) బాబా సాహెబ్

**118.** మొదటి టాకీ చిత్రం ఎప్పుడు విడుదలైంది?

1) 1930 2) 1931 3) 1932 4) 1935

**119.** కిందివాటిని జతపరచండి.

ఎ) అమృత బజార్ — 1) అమృత బజార్

బి) శిశిరకుమార్ ఘోష్ — 2) 1878

సి) బెంగాలీ — 3) 1868

డి) ది హిందూ — 4) 1833

1) ఎ-1; బి-3; సి-4; డి-2 2) ఎ-4; బి-3; సి-2; డి-1

3) ఎ-3; బి-1; సి-4; డి-2 4) ఎ-2; బి-4; సి-1; డి-3

**120.** అంతర్జాతీయ క్రికెట్ నుంచి దక్షిణాఫ్రికాను ఎప్పుడు బహిష్కరించారు?

1) 1861 2) 1871 3) 1925 4) 1970

**121.** కిందివాటిలో సరికాని ప్రకటనను గుర్తించండి.

1) భూ పటలంలో ప్రధానంగా వివిధ రకాల రాళ్లు ఉంటాయి.

2) భూ ప్రావారం 100 - 2800 కి.మీ. వరకు ఉంటుంది.

3) భూ ప్రావారంలో పైభాగం మెత్తగా ఉంటుంది.

4) భూ కేంద్రమండలంలో ఇనుము, నికెల్ అనే ఘనపదార్థాలు ఉంటాయి.

**122.** కిందివాటిని జతపరచండి.

ఎ) స్ట్రంబోలి — 1) వెస్టిండీస్

బి) మౌంట్ పీలే — 2) జపాన్

సి) మౌంట్ వెసూవియస్ — 3) సిసిలీ

డి) ఫ్యూజియామా — 4) ఇటలీ

1) ఎ-1; బి-3; సి-4; డి-2 2) ఎ-3; బి-1; సి-4; డి-2

3) ఎ-4; బి-1; సి-3; డి-2 4) ఎ-2; బి-4; సి-1; డి-3

www.eenadupratibha.net

**123.** కిందివాటిలో రెండో శ్రేణి భూస్వరూపాలను గుర్తించండి.

1) పర్వతాలు, పీఠభూములు 2) నదులు, మైదానాలు

3) సముద్రాలు, పర్వతాలు 4) ఎడారులు, పర్వతాలు

**124.** ఉపరితలం నుంచి ఒకే లోతులో ఉన్న సముద్రపు నేలను సూచించే బిందువులను కలిపే గీతను ఏమంటారు?

1) ఐసోహైట్స్ 2) ఐసోహెలైన్స్ 3) ఐసోబాత్స్ 4) ఐసోబార్స్

**125.** కిందివాటిని జతపరచండి.

ఎ) లాంబార్డి, వెనీషియా 1) మాగ్యార్

బి) హంగేరి 2) ఇటాలియన్

సి) గాలిసియా 3) జర్మన్

డి) బొహీమియా 4) పోలిష్

1) ఎ-1; బి-3; సి-4; డి-2 2) ఎ-4; బి-3; సి-1; డి-2

3) ఎ-2; బి-1; సి-4; డి-3 4) ఎ-2; బి-4; సి-1; డి-3

**126.** ITCZ ను విస్తరించండి.

1) ఇంటర్ ట్రోపికల్ కన్వర్ట్ జోన్ 2) ఇంటర్ ట్రోపికల్ కన్వర్జెన్స్ జోన్

3) ఇంటర్ ట్రోపికల్ కంప్రెస్డ్ జోన్ 4) ఇంటర్ ట్రోపికల్ కంఫర్ట్ జోన్

**127.** పశ్చిమ పవనాలు వీచే దిశ

1) వాయవ్యం నుంచి నైరుతి 2) పడమర నుంచి తూర్పు

3) ఉత్తరం నుంచి ఈశాన్యం 4) నైరుతి నుంచి పడమర

**128.** మొక్కజొన్నను రబీ కాలంలో పండించే రాష్ట్రం?

1) పశ్చిమ బెంగాల్ 2) పంజాబ్ 3) బిహార్ 4) ఒడిశా

**129.** లూథర్ భావాలను ప్రచారం చేసినవారు?

ఎ) డోనాబెల్లో బి) ఉల్రిచ్ జ్వింగ్లి సి) కోపర్నికస్ డి) జాన్ కాల్విన్

1) ఎ, బి 2) బి, సి 3) బి, డి 4) సి, డి

**130.** డచీలు, కాంటన్లుగా పిలిచే దేశాలను గుర్తించండి.

1) నార్వే, స్వీడన్, ఫిన్లాండ్ 2) జర్మనీ, జపాన్, ఇటలీ

3) జర్మనీ, ఇటలీ, స్విట్జర్లాండ్ 4) బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా

**131.** నిమ్న హిమాలయాలు ఏ అరణ్యాలకు ప్రఖ్యాతిగాంచాయి?

1) ఉష్ణమండల అరణ్యాలు 2) సతత హరిత అరణ్యాలు

3) శృంగాకార అరణ్యాలు 4) చిట్టడవులు

**132.** కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) సూర్యుడి కాంతి భూమిని చేరడానికి 8 నిమిషాలు పడుతుంది.

2) భారతదేశ ఉత్తర, దక్షిణ పొడవు 3,214 కి.మీ.

3) భారతదేశ తూర్పు, పడమర మధ్య దూరం 2933 కి.మీ.

4) భారతదేశ భూభాగపు సరిహద్దు 15,500 కి.మీ.

www.eenadupratibha.net

**133.** పాఠశాల విద్యా విప్లవం తీసుకువచ్చిన రాష్ట్రం?

1) హరియాణా 2) పంజాబ్ 3) హిమాచల్‌ప్రదేశ్ 4) బిహార్

**134.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) శ్రావణం, భాద్రపదం - వర్ష రుతువు
2) మార్గశిరం, పుష్యం - వైశాఖ రుతువు
3) మాఘం, ఫాల్గుణం - శిశిర రుతువు
4) జ్యేష్ఠం, ఆషాఢం - గ్రీష్మ రుతువు

**135.** కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) ఆదర్శ గ్రామ పథకం కింద హివారే బజార్‌ను మహారాష్ట్ర ఎంపిక చేసింది.
2) మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలో హివారే బజార్ ఉంది.
3) సహ్యాద్రి పర్వత శ్రేణికి పశ్చిమం వైపున వర్షచ్ఛాయ ప్రాంతంలో హివారే బజార్ ఉంది.
4) అహ్మద్‌నగర్ జిల్లాలో 400 మి.మీ. వర్షపాతంతో కరవు ప్రాంతంగా ఉంది.

**136.** హీత్రో విమానాశ్రయం ఎక్కడ ఉంది?

1) కొలంబో 2) బ్యాంకాక్ 3) లండన్ 4) ఢాకా

**137.** గాడి కేంద్ర నివాస ప్రాంతలో ఎన్ని కోపీలు ఉంటాయి?

1) 150 - 300 2) 300 - 500 3) 50 - 100 4) 10 - 50

**138.** కింది ఏ దేశాలకు 3 - 6% ఓటు విలువ అధికారం ఉంది?

1) అర్జెంటీనా, చిలీ, ఈజిప్టు
2) బ్రిటన్, భారత్, చైనా
3) అమెరికా, బ్రెజిల్, చిలీ
4) జపాన్, జర్మనీ, యూకే

## సోషల్ మెథడాలజీ

**139.** కిందివాటిలో సరైంది?

ఎ) పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, లోయలు, సరస్సులు లాంటి అంశాల బోధనకు తోడ్పడేవి ప్రత్యేక పటాలు.
బి) విద్యార్థుల్లో ఒక పటంపై అవగాహనను పరీక్షించడానికి ఉపయోగపడేవి ఆవరణ లేదా శ్వేత పటాలు.
సి) పాలనా దేశాలు, రాజధానులు, ముఖ్య పట్టణాలు, రైల్వే, రోడ్డు రవాణా లాంటి అంశాల బోధనకు తోడ్పడేవి రాజకీయ పటాలు.
డి) త్రీడీ పటాలు - రిలీఫ్ పటాలు

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, డి 4) పైవన్నీ

**140.** కిందివాటిని జతపరచండి.

1) పరీక్ష సమాధాన పత్రాన్ని వేర్వేరు ఉపాధ్యాయులు దిద్దినప్పటికీ ఒకే గణన వస్తే — ఎ) వ్యాపకత/సమగ్రత
2) ఒకే పరీక్షను వేర్వేరు పర్యాయాలు నిర్వహించినప్పుడు విద్యార్థి మార్కుల్లో పెద్దగా వ్యత్యాసం లేనట్లయితే — బి) విశ్వసనీయత
3) ఉపాధ్యాయుడు పరీక్షా పత్రాన్ని తయారు చేసేటప్పుడు అన్ని పాఠ్యాంశాలకు సమాన ప్రాధాన్యం ఇస్తే — సి) సప్రమాణత
4) ఏ ఉద్దేశంతో పరీక్ష నిర్వహిస్తున్నామో దాన్ని సాధించగలిగితే — డి) లక్ష్యాత్మకత

1) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

www.eenadupratibha.net

**141.** పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చేయాలని విద్యా హక్కు చట్టంలోని ఏ అధ్యాయం, సెక్షన్ తెలియజేస్తాయి?

1) అధ్యాయం 5, సెక్షన్ 29(2)
2) అధ్యాయం 6, సెక్షన్ 30(2)
3) అధ్యాయం 6, సెక్షన్ 31(1)
4) అధ్యాయం 7, సెక్షన్ 35(3)

**142.** సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడి లక్షణాల్లో సరైంది?

ఎ) తగిన అర్హతలు బి) అభినివేశం సి) సమయస్ఫూర్తి డి) ఆర్ద్రత, నమ్రత

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, సి, బి, డి 4) ఎ, బి, డి

**143.** సాంఘిక శాస్త్రానికి సంబంధించి NPE సూచించిన అంశాల్లో సరైంది?

ఎ) భారత స్వాతంత్రోద్యమ చరిత్ర
బి) ఉమ్మడి కుటుంబ భావన
సి) శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించడం
డి) పర్యావరణ పరిరక్షణ

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) పైవన్నీ

**144.** కిందివాటిలో సాంఘిక శాస్త్రం నిర్దిష్ట ఆశయాలను గుర్తించండి.

ఎ) స్వయం పఠనా శిక్షణ.
బి) వివేచన, విమర్శనాత్మకమైన నిర్ణయ శక్తులను పెంపొందించడం.
సి) విశ్వశాంతిని చేకూర్చడం.
డి) కోరదగిన శీల సంపదకు శిక్షణ ఇవ్వడం.

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**145.** ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల పత్రికల్లో ప్రచురించిన వార్తల ఆధారంగా 'మత్తు పదార్థాల దుర్వినియోగం, లింగ వివక్షత' లాంటి శీర్షికలను నల్లబల్లపై రాసి నచ్చిన అంశంపై విద్యార్థులను ప్రతిస్పందించమని పేర్కొన్నాడు. ఈ కృత్యం ఏ విద్యా ప్రమాణాన్ని సాధించడానికి ఉద్దేశించింది?

1) సమాచార నైపుణ్యాలు
2) ఇచ్చిన అంశాన్ని చదివి వ్యాఖ్యానించడం
3) ప్రశంస, సున్నితత్వం
4) సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడం

**146.** ఉపన్యాస పద్ధతిలో ఒక లోపం?

1) సమయాన్ని పొదుపు చేసి, సిలబస్‌ను పూర్తి చేయడం.
2) ఉపాధ్యాయుడి పనిని సులభతరం చేయడం.
3) విద్యార్థులకు వినడంలో శిక్షణ ఇవ్వడం.
4) అభ్యసనలో విద్యార్థులు పాల్గొనడానికి తక్కువ అవకాశం ఇవ్వడం.

**147.** ఎప్పుడో జరిగిన సంఘటనలను కళ్లకు కట్టినట్లుగా తగినన్ని మూలాధారాల సహాయంతో సాంఘిక శాస్త్రంలోని చారిత్రక అంశాలను బోధించడానికి అత్యంత అనువైన పద్ధతి?

1) డాల్టన్ పద్ధతి
2) సాంఘీకృత పద్ధతి
3) వనరుల పద్ధతి
4) వాద - సంవాద పద్ధతి

**148.** సాంఘిక శాస్త్ర ప్రయోగశాలలో జనాభా లెక్కల సమాచారాన్ని ఏ రకమైన వనరుగా పరిగణిస్తారు?

1) ద్వితీయ వనరు
2) ప్రాథమిక వనరు
3) తృతీయ వనరు
4) వనరుగా పరిగణించనవసరం లేదు

www.eenadupratibha.net

**149.** సన్నాహం, పునర్విమర్శ అనేవి పాఠ్యపథకంలోని మొదటి, చివరి సోపానాలుగా గల నమూనా?

1) మోరిసన్ నమూనా
2) ఆర్.సి.ఇ.ఎమ్.నమూనా
3) హెర్బార్ట్ నమూనా
4) బ్లూమ్స్ నమూనా

**150.** సాంఘిక శాస్త్రంలోని హక్కులు - అభివృద్ధి, జమీందారీ వ్యవస్థ రద్దు అనే పాఠ్యాంశాలను ఏ ఇతివృత్తం ఆధారంగా రూపొందించారు?

1) ఉత్పత్తి, వినిమయం, జీవనాధారం
2) సామాజిక వ్యవస్థీకరణ - అసమానతలు
3) రాజకీయ వ్యవస్థలు - పరిపాలన
4) సంస్కృతి - సమాచారం

## సమాధానాలు

1-2; 2-2; 3-3; 4-1; 5-3; 6-2; 7-3; 8-2; 9-4; 10-1; 11-1; 12-3; 13-1; 14-2; 15-3; 16-2; 17-2; 18-2; 19-1; 20-2; 21-3; 22-3; 23-2; 24-4; 25-4; 26-3; 27-4; 28-1; 29-4; 30-1; 31-2; 32-1; 33-4; 34-3; 35-4; 36-1; 37-2; 38-3; 39-1; 40-1; 41-3; 42-1; 43-2; 44-4; 45-1; 46-3; 47-3; 48-2; 49-4; 50-1; 51-4; 52-2; 53-1; 54-4; 55-3; 56-2; 57-4; 58-2; 59-2; 60-1; 61-1; 62-2; 63-3; 64-3; 65-3; 66-3; 67-3; 68-3; 69-1; 70-3; 71-3; 72-4; 73-1; 74-2; 75-3; 76-1; 77-4; 78-3; 79-2; 80-3; 81-3; 82-1; 83-2; 84-2; 85-3; 86-2; 87-3; 88-1; 89-3; 90-3; 91-4; 92-3; 93-1; 94-2; 95-2; 96-3; 97-4; 98-2; 99-3; 100-3; 101-3; 102-2; 103-3; 104-3; 105-3; 106-1; 107-4; 108-2; 109-2; 110-3; 111-4; 112-2; 113-3; 114-4; 115-1; 116-2; 117-2; 118-2; 119-3; 120-4; 121-2; 122-2; 123-1; 124-3; 125-3; 126-2; 127-2; 128-3; 129-3; 130-3; 131-2; 132-4; 133-3; 134-2; 135-3; 136-3; 137-3; 138-1; 139-2; 140-4; 141-1; 142-3; 143-3; 144-3; 145-4; 146-4; 147-2; 148-2; 149-3; 150-2.

(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని విషయ నిపుణులు రూపొందించారు)

www.eenadupratibha.net